
శ్రీకాకుళంలో అర్ధరాత్రి 12 గంటలకు సంబరాలు జరుపుకుంటున్న యువకులు

మిన్నంటిన సంబరాలు

శ్రీకాకుళం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన ఆంగ్ల సంవత్సరం సం బ రాలు మిన్నంటాయి. జిల్లా కేంద్రంతోపాటు పట్టణాలు.. మండల కేంద్రా ల్లో కొత్త సంవత్సర వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదలయ్యా యి. శ్రీకాకుళంలో అయితే అన్ని ప్రధాన జంక్షన్లు.. కేక్‌ల కటింగ్‌లు, పూల బొకేలతో శుభాకాంక్షలతో సందడిగా మారాయి. 2024 సంవత్సరం చివరిరోజు మంగళవారం కావడంతో బిర్యానీ సెంటర్‌లు హౌస్‌ఫుల్ అయ్యాయి. అటు బలగ సెంటర్ నుంచి ఇటు కలెక్టరేట్ సమీపంలో వంతెన జంక్షన్ వరకు మాంసాహారం పార్శిల్ సెంటర్‌లు వెలిశాయి. వార్డులలో పెద్దపెద్ద స్టీరియో సెట్లు అమర్చి... ప్రత్యేక గీతాలకు సందడి చేస్తూ కొత్త సంవత్సర ఆరంభ వేడుకలను జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 కాగానే ఏడు రోడ్ల జంక్షన్‌లోనూ.. అలాగే రిమ్స్ జంక్షన్ వద్దనూ.. డేఅండ్‌నైట్ జంక్షన్, రామలక్ష్మణ్ జంక్షన్ లలో యువత భారీగా గుమికూడి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దాబా లు కిటకిటలాడాయి. అన్నింటికంటే మద్యం దుకాణాలలో బీర్ల విక్రయం తెగపెరిగిపోయింది. నియోజకవర్గ కేంద్రాలు ఎచ్చెర్ల, పాతపట్నం, టెక్క లి, ఇచ్ఛాపురం, నరసన్నపేట, పలాస, ఆమదాలవలస వంటి పట్టణాల్లో యువత, చిన్నారులు కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు.

● జిల్లా ప్రజలకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, గౌతు శిరీష, బగ్గు రమణ మూర్తి, మామిడి గోవిందరావు, నడుకుదిటి ఈశ్వరరావు, కూన రవికుమార్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అలాగే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కొంగొత్త ఆశలతో..



● యువతలో నూతనోత్సాహం
● జిల్లా అభివృద్ధిపై కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

నరసన్నపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలు కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగిడుతున్నారు. గత ఏడాది తొలి ఐదు నెలల్లో నిరాశతో గడిచినా, తర్వాత కూటమి అధికారంలోకి రావడంతో యువతలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం యువతకు మేలు జరిగేలా ఉద్యోగ ప్రకటనలు, ఉపాధి అవకాశాలకోసం పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో వారిలో ఆశలు చిగురించాయి. 2025లో విద్య, వైద్యం, వ్యవసాయ తదితర రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నివర్గాల ప్రజలు ఆశిస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..

ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లా ప్రజలకు అపారనష్టం జరిగింది. దీంతో గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికే జిల్లా ప్రజలు మొగ్గు చూపారు. వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కనీయలేదు. కూటమి ప్రభుత్వం జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తుందని ఆశలో ప్రజలు ఉత్సాహంగా ఎన్నికల్లో అత్యధిక సీట్లు కట్టబెట్టారు. ప్రజల ఆశలను వమ్ముచేయకుండా కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఆరు నెలల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. అయితే రాష్ట్రంలో శివారు ప్రాంతంగా ఉన్న శ్రీకాకుళాన్ని ఈ ఏడాది కూటమి ప్రభుత్వం పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వలసలను నివారించడంతోపాటు యువతకు ఉపాధి బాట కల్పిస్తుందన్న నమ్మకంతో యువతరం ఎదురుచూస్తోంది. జిల్లాలో సుస్థిరమైన వ్యవసాయ విధానాలు అమలు చేసి, ఏడాదికి మూడు పంటలు పండేవిధంగా ప్రాజెక్టులు రూపకల్పన చేస్తారని రైతులు ఆశతో ఉన్నారు.

నిరుద్యోగులకు ఊరట..

కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి జిల్లాలోని నిరుద్యోగులకు ఊరటనిచ్చారు. అయితే రిజర్వేషన్ల విషయంలో స్పష్టత లేకపోవడంతో ఈ కొత్తఏడాదిలో నోటిఫికేషన్ జారీ అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్‌లో జిల్లాలో సుమారు 1680 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేయనుండగా సుమారు 17వేల మంది అభ్యర్థులు ఆశతో ఉన్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నికల్, ఐటీఐలు పూర్తి చేసి సుమారు 32 వేలు మంది అభ్యర్థులు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. మూలపేట పోర్టు పూరిచేయడంతోపాటు జిల్లాలో పలు పరిశ్రమలను ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకువస్తోంది. ఎన్నికల ముందుకు సీఎం చంద్రబాబునాయుడు నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని ప్రకటించిన విషయం విదితమే. దీంతో నిరుద్యోగి భృతి కూడా ఈ ఏడాది అందజేస్తారని నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది.

నదులు అనుసంధానం కోసం ఎదురుచూపు..

జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 1.48 లక్షలు ఎకరాలకు, కుడి కాలువ ద్వారా 68వేల ఎకరాలు సాగునీరందుతోంది. ఇక నాగావళి నదిపై గల (మిగతా 8వ పేజీలో..)

ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు

● కొండల ప్రాంతంలో రాష్ట్ర, కేంద్ర మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు ద్విచక్రవాహన ర్యాలీ

నందిగాం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ అచ్చెన్నాయుడు తెలిపారు. అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుంచే బాధ్యత తమ ఇద్దరిది అని కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. మంగళవారం నందిగాం మండలంలోని పెద్దతామరాపల్లి జంక్షన్ నుంచి కర్లపూడి, నౌగాం, రధజనబొడ్డపాడు, కైజోల, కల్లాడ, హర్షబాడ జంక్షన్, దిమ్మిడిజోల, దీనబంధుపురం, మదనాపురం కొండల ప్రాంత గ్రామాల్లో ద్విచ క్రవాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత దీనబంధుపురంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ హిరమండలంలోని వంశధార ప్రాజెక్ట్ నుంచి నీటిని పంపింగ్ చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ద్వారా రూ.70 వేల కోట్లతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని, ఎన్నికల హామీ మేరకు నీరందించే బాధ్యత తీసు కుంటున్నామని చెప్పారు. తామరాపల్లి నుంచి తూముకొండ వయా కల్లాడ, దిమ్మిడిజోల రహదారిని విస్తరిస్తామని తెలిపారు. రూ.38కోట్లతో ప్రతిపాదనలు చేశామని చెప్పారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరందిస్తామన్నారు. టీడీపీ మండలాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, వంశధార ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అరవల రవీంద్రబాబు, నాయకులు సబ్బి జానకీరాం, పోలాకి చంద్రశేఖర్, జీరు నానీరెడ్డి, ఎం.మోహనరావు, ఎం.లోకనాధం, మెండ దాసునాయుడు, ఎస్.క్రిష్ణారావు, టి.ఉమామహేశ్వరరావు, బి.గిరిబాబు, కె.ప్రసాదరావు, ఎన్.తిరుపతిరావు, పి.డిల్లేశ్వరరావు, కె.హరిబాబు, మదన్‌గౌడ్ పాల్గొన్నారు.


దీనబంధుపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ డబ్బులు లబ్ధిదారులకు అందిస్తున్న రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు

ఆ పది అంశాలకూ ప్రాధాన్యం

● టెక్నాలజీతో మరింత ముందుకు వెళ్తాం
● గ్రీవెన్స్ వినతులు సకాలంలో పరిష్కారం
● అరసవల్లి, శ్రీకూర్మం అభివృద్ధికి చర్యలు
● ఇండస్ట్రీ హబ్ ఏర్పాటుకు శ్రీకారం
● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

8

గంజాయి రహిత జిల్లానే లక్ష్యం

● దాని ఆనవాళ్లు ఎక్కడా లేకుండా చేస్తాం
● చిన్నారులు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం
● రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
● శాంతిభద్రతలకు విఘాతం కలగనీయం
● ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

8

2025లో ప్రాధాన్యాలేమంటే..

- సీఎం పది అంశాలకు ప్రాధాన్యం: కలెక్టర్
- జిల్లాలో గంజాయి లేకుండా చేస్తాం: ఎస్పీ

2025.. నూతన ఆంగ్లనామ సంవత్సరంలో అడుగిడుతున్న వేళ.. జిల్లా సారథులైన కలెక్టర్, ఎస్పీ తమశాఖల ప్రాధాన్య అంశాలు, లక్ష్యాలను వెల్లడించారు. సీఎం ఆదేశించిన పది అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని కలెక్టర్ చెబుతుంటే.. జిల్లాలో గంజాయి అనే పదమే వినిపించకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెబుతున్నారు. ఈ అంశాలపై వారిద్దరూ 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఆ పది అంశాలపై ప్రత్యేక దృష్టి

- టెక్నాలజీతో మరింత ముందుకు వెళ్తాం
- గ్రీవెన్స్ వినతులు సకాలంలో పరిష్కారం
- అరసవల్లి, శ్రీకూర్మం అభివృద్ధికి చర్యలు
- ఇండస్ట్రీ హబ్ ఏర్పాటుకు శ్రీకారం
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించిన పది అంశాలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కొత్త సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యాలపై ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

● "పరిపాలనలో టెక్నాలజీని తీసుకురావడం.. అలానే ప్రజలకు సేవలందించే విషయంలో మరింత మెరుగ్గా పనిచేయడం.. స్వచ్ఛభారత్, పరిశ్రమల ఏర్పాటు.. అలానే 'ఫోర్ పీ' తో ప్రజలకు లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశ్యంతో ఉన్నాం. ఫోర్ పీ అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్‌తో జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని సీఎం చెప్పారు. టెక్నాలజీ పరంగా.. డ్రోన్‌తో నిఘా పెంచడం.. డ్రోన్‌లను ఉపయోగించుకుని రైతులకు సేవలందించి సర్వే చేపడుతాం. అలాగే పబ్లిక్ గ్రీవెన్స్.. వినతులను సకాలంలో పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. జిల్లాలో ప్రభుత్వ శాఖల భవనాలు పూర్తిచేస్తాం. అవసరమైన స్ట్రక్చర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. 17 తహసీల్దార్ కార్యాలయాలకు మాత్రమే భవనాలు ఉన్నాయి. ఇంకా 13 భవనాలు నిర్మాణం చేయాల్సిఉంది. అలానే మూలపేట పోర్టు 2025లో కచ్చితంగా పూర్తిచేస్తాం. దీంతోపాటు శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు కూడా పూర్తిచేస్తున్నాం. అసంపూర్తిగా ఉన్న సమగ్ర కలెక్టరేట్‌ను త్వరగా పూర్తిచేసి ప్రారంభిస్తాం. జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే జీవీఏ (గ్రాస్ వాల్యూ ఎడిషన్) పెరుగుతుందని సీఎం ఆదేశించారు. ఆరీతిన అరసవల్లి ఆలయాన్ని, శ్రీకూర్మం ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో సువిశాల సముద్రతీరం ఉండటంతో బీచ్ టూరిజం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. అలాగే వివిధ అవసరాల కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేస్తున్నాం. ఎయిర్‌పోర్టు కోసం భూముల పరిశీలన ప్రాథమిక దశలో ఉంది. అది కూడా పూర్తి చేస్తాం. అన్నింటికి మించి.. స్థానికంగా ఉపాధి లభించేలా ఇండస్ట్రీ హబ్ నెలకొల్పేలని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాం" అని కలెక్టర్ అన్నారు.

● తాను చదువుకున్నప్పుడు స్నేహితులతో కలసి న్యూ ఇయర్ వేడుకలలో పాల్గొనేవారినని కలెక్టర్ వెల్లడించారు. ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించేవాళ్లం కాదని.. జస్ట్ పాల్గొనే వాడిని చెప్పారు. ఈ కొత్త ఏడాది నుంచి ఇటు జిల్లా ప్రజలు బాగుండాలి.. రైతులు బాగుండాలని కోరుకుంటున్నానని.. వారికి అవసరమైన ప్రభుత్వ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

గంజాయి రహిత జిల్లానే లక్ష్యం..

- దాని ఆనవాళ్లు ఎక్కడా లేకుండా చేస్తాం
- చిన్నారులు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం
- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
- శాంతిభద్రతలకు విఘాతం కలగనీయం
- ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో గంజాయి అనే పదం వినిపించకూడదు. దాని ఆనవాళ్లు ఎక్కడా లేకుండా చేస్తాం' అని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు.. ఎస్పీగా తన ప్రాధాన్య విషయాలపై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

"గంజాయి రవాణా జిల్లాలో ఎక్కడా జరగకుండా అన్ని దారుల్లో నిరంతర నిఘా ఉంచుతున్నాం. ఎక్కడా దాని ఆనవాళ్లు లేకుండా చేస్తాం. గంజాయి జోలికి పోకుండా విద్యార్థులకు, యువతకు అవగాహన సదస్సులు పెడుతూనే.. రవాణా చేసేవారిని.. విక్రయించేవారిని నిఘావ్యవస్థతో పట్టుకుని కఠినంగా శిక్షిస్తాం. ఇంకా కొత్తఏడాదిలో తీవ్రత పెంచుతాం. చిన్నారులు, మహిళల భద్రతే ప్రాధాన్యంగా నిఘా, గస్తీ ఉంటుంది. జిల్లా అంతటా ప్రత్యేకంగా నిఘావ్యవస్థను బలోపేతం చేసి సమాచార వ్యవస్థను పెంచుతున్నాం. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను పెంచుతాం. ఆపదవేళల్లో పోలీసు సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తాం. జిల్లాలో సుదూర హైవే ఉండటంతో ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. వాటి నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. ముందస్తుగా బ్లాక్ స్పాట్‌ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. హైవేపై పెట్రోలింగ్ నిరంతరం కొనసాగిస్తాం" అని ఎస్పీ అన్నారు.

● ప్రస్తుతం సైబర్ నేరాల సంఖ్య పెరిగిపోతోంది. వీటిపై కేసులు నమోదుచేస్తున్నాం కానీ అసలైన దొంగలను అరెస్టు చేయలేకపోతున్నాం. ఇందుకు కారణం సైబర్ నేరాలకు పాల్పడేవారు.. టెక్నాలజీని వినియోగించుకుని తప్పించుకోవడమే. దీనివల్ల వారి అరెస్టులకు సమయం పడుతోంది. పురోగతి పెంచాలంటే సైబర్ నేరాలపై మరింత ఫోకస్ పెట్టి.. బాధితులకు న్యాయం జరిగేలా చేస్తాం. ఇటు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు సేవలను అందిస్తూనే.. అటు పోలీసుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని స్పష్టం చేశారు.

● 'నేను చిన్నప్పుడు కొత్త సంవత్సర వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించుకోలేదు. కొత్త సంవత్సరం రోజున పెద్దగా ప్రాధాన్యం అంటూ ఉండేదికాదు. వీలైతే కుటుంబంతో గుడికి వెళ్లేవాడ్ని. అంతకుమించి ఎటువంటి వేడుకలు ఉండేవికావు. ఇప్పుడు మాత్రం జిల్లా ఎస్పీగా ప్రజల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలకు రక్షణగా ఉంటామని చెబుతున్నా' అని ఎస్పీ వివరించారు.



కొంగొత్త ఆశలతో..

(ఏడో పేజీ తరువాయి)

నారాయణపురం ఆనకట్ట, మహేంద్రతనయ, ఆఫ్‌షోర్ ద్వారా మరో 45 వేలు ఎకరాలు సాగవుతోంది. వంశధార ప్రాజెక్టు ఆధునికీకరణ పనులు జరిగితే ఎడమ, కుడి కాలువ పరిధిలోగల 2,18 లక్షల ఎకరాలు మూడు పంటలకు సాగునీరందే అవకాశముంది. అయితే జిల్లాలో ఉద్దానం ప్రాంతంతో పాటు మెట్ట ప్రాంతాలకు నీరందేందుకు వంశధార-నాగవళి నదులు అనుసంధానం పనులు పూర్తికావాల్సి ఉంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అనుసంధా నానికి కొంత మేర ప్రక్రియ చేపట్టడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మిగతా పనులు పూర్తిచేసి నదుల అనుసంధానం పూర్తి చేస్తుందని జిల్లా రైతులు ఎదురు చూస్తున్నారు.

గుంతలు లేని రహదారులే ధ్యేయం..

జిల్లాలో రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నడుంబిగించింది. ఇప్పటికే సుమారు రూ.200 కోట్ల ఉపాధి నిధులతో రోడ్డు పనులు జరుగుతున్నాయి. గుంతలు లేని రహదారులు నిర్మాణం ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా పూర్తిస్థాయిలో రోడ్ల సౌకర్యాలను కల్పించి,గ్రామాలను పట్టణాలతో అనుసంధానం చేసి, అభివృద్ధికి బాటలు వేస్తుందని ఆశలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఉన్నారు.

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

ఎచ్చెర్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు రెండో రోజైన మంగళవారం కొనసాగాయి. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షించారు. అభ్యర్థులకు ఫిజికల్ మెజర్‌మెంట్ (పీఎంటీ), ఫిజికల్ ఎఫిషియన్సీ (పీఈటీ) పరీక్షలు నిర్వహిస్తున్నారు. సర్టిఫికేట్ల పరిశీలన, బయోమెట్రిక్ ఆథంటికేషన్, ఛాతీ, ఎత్తు కొలతలు నిర్వహించారు. 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ నిర్వహించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. నీరు, వైద్య శిబిరాన్ని అందుబాటులో ఉంచారు. ఈ నెల 18వ తేదీ వరకు ఈ ఎంపికలు కొనసాగనున్నాయి. కాగా 605 మంది అభ్యర్థులకు గాను 409 మంది హాజరవ్వగా 205 మంది క్వాలిఫై అయ్యారు.



కానిస్టేబుల్ శారీరక దారుఢ్య పరీక్షల నిర్వహణ దృశ్యాలు

గ్రీటింగ్.. చీటింగ్..

- న్యూఇయర్ విషెష్ లింక్‌లతో జరభద్రం
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు



మెళియాపుట్టి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలోకి స్వాగతం పలికే వేళ సైబర్ నేరగాళ్లు సరికొత్త మోసాలకు పాల్పడే ప్రమాదముందని పోలీసులు హెచ్చరిస్తు న్నారు. గ్రీటింగ్‌ల పేరుతో మోసాలు జరిగే అవకాశముంది. ప్రధానంగా శుభాకాంక్షలు చెప్పే పేరుతో మొబైల్ ఫోన్లకు ఎస్ఎం ఎస్‌లు, వాట్సాప్ ద్వారా పంపించే సమాచారం మాటున మోసానికి పాల్పడే ప్రమాదముంది.ఈనేపథ్యంలో కొత్త సంవత్సరం ప్రారంభయ్యే వేళ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

క్షణాల్లో నగదు లావాదేవీలు..

సాంకేతికపరిజ్ఞానం ఏ స్థాయిలో పెరిగితే మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఇంటర్‌నెట్ యుగంలో బ్యాంకింగ్ సేవలు సులభతరమయ్యాయి. దీంతో క్షణాల్లో నగదు లావాదేవీలు జరుగుతున్న విషయం విదితమే. ప్రస్తుతం మారుతున్న ఆర్థిక,సాంకేతిక వ్యవహారాలపై పరిజ్ఞానం లేకపోవడంతో ఎక్కువగా మోసాలు చోటుచేసుకుంటున్నాయి. కొత్త సంవత్సరం పురస్కరించుకుని బంధువులు, శ్రేయాభిలాషులకు శుభాకాంక్షలు వివిధ రకాల్లో చెబుతున్నారు. కొందరు ఫోన్లల్లో వచ్చే వినూత్నంగా ఆలోచించి వచ్చే చిత్రాలు(ఎమోజి) సందేహాలు మెస్‌జ్‌లు పంపిస్తు న్నారు. అయితే ఇదే అదనుగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రంగలోకి దిగే పరిస్థితి కనిపిస్తోందని పోలీసులు చెబుతున్నారు. నచ్చేవిధంగా మీ పేరుతో గ్రీటింగ్ సందేహాలను పంపుకోవచ్చని పేర్కొంటున్నారు. మీరు కింది లింక్ క్లిక్ చేయాలి చెబుతారు. ఫోన్లకు వాట్సాప్, టెలిగ్రామ్, ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్ ఫైల్స్ వంటి వాటి ద్వారా మెస్‌జ్‌లు పంపుతున్నారు. దీనిని క్లిక్ చేస్తే మన ఫోన్‌లో ఉన్న సమాచారం వెళ్లిపోయే ప్రమాదముంది. కాంటాక్ట్ నెంబర్లు, ఫొటోలు, వీడియోలపాటు డాక్యుమెంటు ఫైళ్లు సైతం వారికి చేరిపోయో ప్రమాదం ఉంది.

లింకులపై అప్రమత్తంగా ఉండాలి..

అపరిచిత వ్యక్తులు పంపించే ఏపీకే ఆండ్రాయిడ్ ప్యాకేజీ ఫైళ్లు, మెసెజ్‌లను క్లిక్ చేయవద్దని మెళియాపుట్టి ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. లింకులపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితులో తెలియని వ్యక్తులకు ఇవ్వద్దని చెప్పారు. వీలైతే వ్యక్తిగతంగా కలుసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని, నకిలీ యాప్‌లపై జాగ్రత్త వహించాలని కోరారు.

108 సిబ్బందికి తీపికబురు

- వేతనం రూ.నాలుగు వేలు పెంపు

నరసన్నపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కొత్త సంవత్సరం వేళ 108 వాహన ఉద్యోగులకు తీపికబురు అందించింది. జిల్లాలోని 31 వాహనాల్లో పనిచేసే 150 మంది డ్రైవర్లు, ఈఎంటీలకు లబ్ధిచేకూరనుంది. ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి అదనంగా రూ.నాలుగు వేలు పెంచనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారు. కొత్త ఏడాది నుంచి పెరిగిన వేతనాలు అమలులోకి రానున్నాయి. 108 వాహనంలో పనిచేస్తున్న పైలెట్లతోపాటు ఈఎంటీలకు వేతనం పెరగనుంది. సీనియర్ డ్రైవర్‌కు నెలకు రూ.26వేలు, జూనియర్ డ్రైవర్‌కు రూ.16వేలు, ఈఎంటీకి రూ.18వేలు ప్రస్తుతం చెల్లిస్తున్నారు. పెంచిన వేతనాలతో సీనియర్ డ్రైవర్‌కు రూ. 30వేలు, జూనియర్ డ్రైవర్‌కు రూ.20వేలు, ఈఎంటీకి రూ.22వేలు ఇక నుంచి చెల్లించనున్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

- నేటి నుంచి ప్రభుత్వ కళాశాలల్లో అమలు

ఇచ్ఛాపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నూతనసంవత్సరం పురస్కరించుకుని శుభవార్త అందించింది. బుధవారం నుంచి మధ్యాహ్న భోజనం పథకం అమలులోకి రానుంది. ఇంటర్‌బోర్డుతో పాటు పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా ఏర్పాట్లు పూర్తిచేశాయి. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు మాదిరిగానే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందనుంది.ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోనశశిధర్ జీవోజారీచేశారు. జిల్లాలో 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 11,028 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందనుంది. అయితే తొలుత 29 కళాశాలల్లో స్వయం శక్తి సంఘాలు, మరో 9 చోట్ల అక్షయపాత్ర నిర్వహించనున్నాయి. 2018లో టీడీపీ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం ప్రవేశపెట్టిన విషయం విదితమే. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత దీనిని నిలిపివేసింది.

ఏర్పాటు పూర్తిచేశాం..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయని శ్రీకాకుళం డీవైఈవో శివ్వాల తవిటినాయుడు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం అందజేస్తామని చెప్పారు.



ఆకట్టుకునేలా సైకత శిల్పం

ఆమదాలవలస, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సైకత శిల్పి గేదెల హరికృష్ణ కుమార్తె అఖిల వేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. గాజులకొల్లివలస వద్ద ఉన్న సంగమేశ్వ రస్వామి కొండ దిగువున వేసిన ఈ సైకత శిల్పాన్ని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపారు.

ఎస్సీ-డీ లోనే కొనసాగించాలి

గార, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఆదిఆంధ్రా కులస్తులను ఎస్సీ-డీలోనే కొనసాగించాలని గోరువానిపేటకు చెందిన ఆ కులానికి చెందిన పలువురు మంగళవారం తహసీల్దార్ రమణారావుకు వినతి పత్రం అందచేశారు. గోవిందరావు, అప్పలరాజు, ఆదినారాయణ, చిరంజీవి, గణపతిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిఘా పటిష్ఠం.. నేరాలు తగ్గుముఖం

● ఎస్పీ మహేశ్వరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మదకద్రవ్య రహిత, ప్రశాంత జిల్లాగా శ్రీకాకుళాన్ని తీర్చిదిద్దేందుకు పోలీసుశాఖ పటిష్ఠ చర్యలు చేపట్టడడంతో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా 2024లో సాధించిన ప్రగతి వివరాలు వెల్లడించారు. 2023లో 11,017 కేసులు నమోదు కాగా, 2024లో 9,434 కేసులు నమోదైనట్టు చెప్పారు. అయితే సైబర్ నేరాలు మాత్రం గతం కంటే పెరిగాయని.. నేరుగా వచ్చిన ఫిర్యాదుల కంటే 1930 డయల్ నెంబరుకు వెళ్లిన ఫిర్యాదులే ఎక్కువన్నారు. ఐదు కేసుల్లో రూ.10 లక్షలకు పైగా రికవరీ చేశామని వివరించారు. 2024లో నమోదైన కేసుల వివరాలు ఇలా..

- 342 చోరీ కేసులు నమోదు కాగా.. 229 కేసులు ఛేదించారు. 288 మందిని అరెస్టు చేసి రూ.2,47,34,660 రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.
- 50 కేసుల్లో 1322.16 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 148 మందిని అరెస్టు చేయడంతో పాటు 16 వాహనాలు సీజ్ చేశారు. వీరిలో రాష్ట్రానికి చెందినవారు 52 మందికాగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 96 మంది ఉన్నారు.
- 272 రోడ్డు ప్రమాదాలు జరుగగా.. 282 మంది మరణించారు. 2023తో పోల్చితే ఈ ఏడాది 4శాతం మృతుల సంఖ్య తగ్గింది.
- 58 సైబర్ కేసులు నమోదు కాగా.. రూ.10,13,951 వరకు బ్యాంకుల్లో హోల్డ్ చేయించి బాధితులకు అప్పగించారు.
- 112 వైట్‌కాలర్ కేసులు నమోదు కాగా, గతేడాదితో పోలిస్తే తగ్గుముఖం పట్టాయి. దీనిపై సంకల్పం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.
- 779 అక్రమ మద్యం వ్యాపారం కేసులు నమోదు చేయగా.. 828 మందిని అరెస్టు చేసి వారి నుంచి 4730.547 లీటర్ల మద్యాన్ని, 49 వాహనాలు సీజ్ చేశారు.
- 127 పశువుల అక్రమ రవాణా కేసుల్లో 243 మందిని అరెస్టు చేసి 1845 పశువులను, 127 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పశువులను గోశాలకు తరలించారు.
- బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన ఘటనల్లో 3,282 కేసులు నమోదు కాగా.. 5,284 మందిని అరెస్టు చేశారు.
- 2024లో 22 మందిపై రౌడీషీట్స్, 17 మందిపై సస్పెక్ట్ షీట్స్ తెరవగా.. మొత్తంగా 1,746 మందిపై సస్పెక్ట్ షీట్స్ ఉన్నాయి.
- సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఘటనల్లో 1,898 ఫిర్యాదులు రాగా.. 5,858 సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేశారు.
- 408 మిస్సింగ్ కేసులు నమోదు కాగా 78 మంది బాలికలు, 20 మంది బాలురు, 225 మంది మహిళలు, 85 మంది పురుషులు ఉండగా.. వీరిలో 73 మంది బాలికలు 19 మంది బాలురు, 193 మంది మహిళలను 50 మంది పురుషులను కనిపెట్టారు. 2017లో తప్పిపోయిన వారిని కూడా ఈ ఏడాది పోలీసులు కనిపెట్టారు.
- లోక అదాలత్ ద్వారా 2024లో 3,662 కేసులు పరిష్కారం అయ్యాయి. 4,132 కేసుల్లో నేరస్థులకు శిక్ష పడింది.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జి.సిగడాం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) అన్నారు. మంగళవారం మదుపాం కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఏవో ఎర్రా శారద, నాయకులు కుమరాపు రవికుమార్, బూరాడ వెంకరమణ, టంకాల మౌళీశ్వరావు తదితరులు ఉన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఆమదాలవలస, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘం పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు 3వ తేదీలోగా ఈ-సేవా కేంద్రం ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

శోభాయమానంగా రథసప్తమి వేడుకలు

● ఎమ్మెల్యే గొండు శంకర్


ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే శంకర్

అరసవల్లి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): శోభాయమానంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మంగళవారం సతీసమేతంగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులతో ఈవో కార్యాలయంలో రథసప్తమి నిర్వహణ, ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పండుగగా నిర్ణయించిన రథసప్తమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. తొలిసారి అధికారికంగా మూడు రోజుల పండుగను నిర్వహిస్తున్నామని, ప్రపంచం మనవైపు చూసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. యూత్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో భాగంగా ఈ నెల 2న జడ్పీ సమావేశ మందిరంలో అభిప్రాయాల సేకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కనకరాజు, శ్రీనివాసరావు, రమణమూర్తి, టీడీపీ నాయకులు ఉంగటి వెంకటరమణ, జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఏయూలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది సేవలు నిలుపుదల

ఎచ్చెర్ల, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో గతేడాది డిసెంబరులో ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించిన 34 మంది ఉద్యోగుల సేవలను వర్సిటీ అధికారులు బుధవారం నిలుపుదల చేశారు. 2023 డిసెంబరు 31న అప్పటి వీసీ హయాంలో ఔట్ సోర్సింగ్ విధానంలో బోధనేతర సిబ్బందిని నియమించారు. ఏడాది కాలపరిమితికి వీరికి నియమించడంతో 2024 డిసెంబరు 31 నాటికి ఒప్పందం పూర్తయింది. వాస్తవానికి తాడేపల్లికి చెందిన ఓ సంస్థతో, వర్సిటీ అధికారులు అప్పట్లో ఒప్పందం కుదుర్చుకుని వీరిని నియమించారు. ఏడాది ఒప్పందం డిసెంబరు 31వ తేదీతో ముగుస్తుండడంతో ఈ నెల 23న వర్సిటీ అధికారులు తాడేపల్లికి చెందిన ఆ ఏజెన్సీకి లేఖకూడా రాశారు. కాగా, మంగళవారం విధులకు హాజరైన ఈ సిబ్బందికి బుధవారం నుంచి విధులకు హాజరుకానక్కర్లేదని తెలియడంతో ఒక్కసారి ఖంగుతిన్నారు. వర్సిటీ అధికారులను కలిసి తమ సమస్యను విన్నవించుకుని ఉద్యోగాల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరేందుకు ప్రయత్నించారు. నూతన సంవత్సరం వేడుక వేళ వీరి సేవలను నిలుపుదల చేయడంతో వీరంతా తీవ్ర ఆందోళన గురయ్యారు. వర్సిటీ అధికారులు పునరాలోచన చేసి తమను విధుల్లో కొనసాగించాలని వారంతా కోరుతున్నారు. ఈ విషయమై వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజనితో ప్రస్తావించగా.. ఏడాది కాలపరిమితికి వీరిని నియమించారని, ఈ ఒప్పందం ముగియడంతో వీరి సేవలను నిలుపుదల చేసినట్టు చెప్పారు. పాలకమండలి సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

దేవదాయ భూముల పరిరక్షణకు చర్యలు

పొందూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని జిల్లాలో దేవాలయాలకు సంబంధించిన 13 వేల ఎకరాల భూములను పరిరక్షించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని దేవదాయశాఖ జిల్లా ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ వైవీ రమణి చెప్పారు. మండల కేంద్రంలోని కంచికామాక్షి ఆలయ కమిటీ సభ్యులు జి.రాజాచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగాయ విలేకరులతో మాట్లాడారు. దేవదాయశాఖకు జిల్లాలో 13 వేల ఎకరాలు మాన్యం ఉందని, ఇందులో నాలుగు వేలు ఎకరాలు ఆక్రమణకు గురైనట్టు గుర్తించామన్నారు. వీటన్నిటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం అంతర్గత విభేదాలకు కంచికామాక్షి అమ్మవారి ఆలయ ప్రతిష్ఠపోతుందని, ఈ విషయంలో అధికారులు కల్పించుకుని కాపాడాలని సర్పంచ్ ఆర్.లక్ష్మి, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి కోరారు. విచారణలో ఆలయ ఛైర్మన్ ధనుంజయరావు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ లైటింగ్ బాగు చేయించండి

ఇచ్ఛాపురం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీ పరిధి బస్టాండ్ జంక్షన్ నుంచి మార్కెట్ జంక్షన్ వరకు ఉన్న సెంటర్ లైటింగ్ బాగుచేయించాలని కోప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్ అధికారులను కోరారు. మంగళవారం ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. అజెండాలో పొందుపరిచిన ఏడు అంశాలపై చర్చించి సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా కార్యవర్గ ఎన్నిక

లావేరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సురుగుడి, నీలగిరి తోటల వ్యాపారుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకాగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలు మంగళవారం బుడుమూరు సంతతోటలో జరిగాయి. అధ్యక్షులుగా బస్వా గురుమూర్తి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బుగత రాంబాబు, కోశాధికారిగా ఆరెళ్ల కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా పి.సన్యాసిరెడ్డి, పి.పూర్ణచంద్రరావు, అలుపన సింహాచలంతోపాటు మరికొంత మంది సభ్యులుగా ఎన్నికైయ్యారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలి

అరసవల్లి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కార్మిక చట్టాలు పక్కాగా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, నాయకులు కేశవరావు, టి.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రసాదరావుకు వినతిపత్రం అందించారు. కార్మిక యూనియన్ నాయకులు జి.బాలమ్మ, డి.లక్ష్మి, కె.శేషమ్మ, బి.చంద్రమ్మ, కె.కృష్ణారావు, పి.కూర్మా రావు, బి.మల్లేసు తదితరులు పాల్గొన్నారు.

మణిపాత్రునికి రోటరీ నేషనల్ అవార్డు

గుజరాతీపేట, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మణిపాత్రుని నాగేశ్వరరావుకు రోటరీ అత్యుత్తమ పురస్కారమైన నేషనల్ బిల్డర్ అవార్డు అందుకున్నారు. మంగళవారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును అందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆమదాలవలస అధ్యక్ష, కార్యదర్శులు పి.తేజలక్ష్మి, జేకే రవిబాబు, జేకే వెంకుబాబు తదితరులు ఉన్నారు.

ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఈ నెల ఒకరోజు ముందుగానే మంగళవారం చేపట్టారు. కార్యక్రమాల్లో కలెక్టర్, ఎమ్మెల్యేలు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

- పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా?
- లబ్ధిదారులను ప్రశ్నించిన కలెక్టర్

పాతపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లబ్ధిదారులను ప్రశ్నించారు. కొరసవాడ గ్రామం మెుర్రివీధిలో మంగళవారం పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఎమ్మెల్యే మామిడి గోవిందరావుతో కలిసి పరిశీలించారు. అధికారులు ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తున్నారా, పింఛన్లలో ఏమైనా చేతి వాటం ప్రదర్శిస్తున్నారా అని ప్రశ్నించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే గోవిందరావు ఆయన దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.కిరణ్‌కుమార్, ఎంపీడీవో పి.చంద్ర కుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు సైల బాబ్జీ, కార్యదర్శి మద్దు రామారావు, చేనేత కార్మిక నాయకుడు మంచు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాతపట్నం: లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న కలెక్టర్ పుండ్కర్, ఎమ్మెల్యే గోవిందరావు


రణస్థలం: రావాడలో పింఛన్ అందిస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్, విజయనగరం ఎంపీ కలిశెట్టి


కొత్తూరు: మాతల గ్రామంలో పింఛన్ అందిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ



పలాస రూరల్: పెదంచల, పోలాకి: మబుగాంలోపింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యేలు గౌతు శిరీష, బగ్గు రమణమూర్తి




సరుబుజ్జిలి: షలంత్రి, శ్రీకాకుళం రూరల్: సింగుపురం, కవిటి: రామయ్యపుట్టుగలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్, విప్ బెండాళం అశోక్

క్రైం కార్నర్

చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

- 63 వేల నగదు, బైక్, రెండు కత్తులు స్వాధీనం

జలుమూరు, (సారవకోట) డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నవతల ఘాట్ రోడ్డు వద్ద ఈనెల 26న జరిగిన చోరీ కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. నవతల వద్ద ఒక వాహనాన్ని ఇద్దరు వ్యక్తులు నిలిపి వాహనంలోని వారి వద్ద నుంచి రూ.66 వేలు నగదును దోచుకున్నారు. హెచ్‌సీ కృష్ణారావు కేసు నమోదు చేశారు. మంగళవారం జలుమూరు మండలం టెక్కలిపాడు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన కేశబ గౌడ, హృషికేష్ స్వర్గాలును పట్టుకొని విచారణ చేయగా వారు ఈచోరీ చేసినట్లు గుర్తించి వారి వద్ద నుంచి చోరీ సొమ్మును, బైక్, రెండు స్టీలు కత్తులను స్వాధీనం చేసుకుని నిందితులను పాతపట్నం కోర్టులో హాజరుపరిచామని తెలిపారు.

దాడి కేసులో ఇద్దరికి రిమాండ్

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నగరంలో శుభాకార్యానికి వచ్చిన ఓ మహిళను ఇద్దరు వ్యక్తులు తాగిన మత్తులో దాడికి పాల్పడిన ఘటనలో వారికి న్యాయస్థానం 20 రోజులు రిమాండ్ విధించింది. వన్‌టౌన్ ఎస్‌ఐ ఎం.హరికృష్ణ తెలిపిన వివరాల మేరకు ఈ నెల 29వ తేది ఆదివారం మధ్యాహ్నం లావేరు మండలం మురపాక గ్రామానికి చెందిన లింగాల అప్పమ్మ.. శ్రీకాకుళం నగరం టౌన్ హాల్‌లో ఉన్న ఓ కల్యాణ మండపంలో శుభకార్యానికి వెళ్లింది. తిరిగి తన ఇంటికి చెల్లెలు కొడుకు బండిపై వెళ్తుండగా ఎండీ సల్మాన్‌ఖాన్, కుందు ఎర్రయ్య అనే ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి ద్విచక్ర వాహనంపై వచ్చి వారిని గుద్ది పడిపోయారు. ఈ క్రమంలో అప్పమ్మ వల్లే తాము పడిపోయామన్న కోపంతో ఆమెపై దాడి చేశారు. ఈ ఘటనపై అప్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం వన్‌టౌన్ ఎస్‌ఐ కేసు నమోదు చేసి.. మంగళవారం దాడికి పాల్పడిన ఆ ఇద్దరిని కోర్టులో హాజరుపరిచారు. దీంతో న్యాయస్థానం వారిద్దరిని 20 రోజులు రిమాండ్ విధించడంతో వారిని అంపోలు జైలుకి తరలించారు.

కోళ్ల వ్యాన్ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

- క్షతగాత్రులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

జి.సిగడాం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమా దంలో మండల కేంద్రానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కొంచాడ వెంకటేష్, కొంచాడ సోమేశ్వరరావు, సువ్వాడ మోహన రావు గ్యాస్ గోదాం నుంచి వస్తుండ గా కోళ్ల వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘట నలో వీరు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఇదే సమయంలో అటుగా వస్తున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తక్షణమే స్పందించి క్షతగాత్రుల వద్దకు చేరుకొని 108 వాహనానికి ఎమ్మెల్యే సమాచారం అందించారు. 108 వాహ నం వచ్చేవరకు ఉండి క్షతగాత్రులకు ధైర్యం చెప్పి కొంత నదగు అందించారు. చికిత్స నిమిత్తం వారిని రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు.

రైలు ఢీకొని ఆవు మృతి

టెక్కలి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్‌లో గుణుపూర్ నుంచి పూరీ వెళుతున్న పాసింజర్ రైలు ట్రాక్‌పై వస్తున్న ఆవును ఢీకొంది. దీంతో ఈ ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

టెక్కలి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ ఎ.విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కెనాస్ డాగ్‌తో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తనిఖీ చేపట్టారు. గంజాయి రవాణాకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రోన్ కెమెరాలతో పట్టణంలో పలు ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, లేకుంటే అపరాధ రుసుం తప్పదని స్పష్టం చేశారు.

బాధ్యులపై చర్యలు తీసుకోండి


నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

పలాస, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గాలిపీడిలో సీనియర్ న్యాయవాది సుదర్శన్ రెడ్డిని చొక్కా పట్టుకొని ఈడ్చుకెళ్లడాన్ని, అనంతపురంలో న్యాయవాది వీవీ శేషాద్రి మరణానికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బార్ అసోసి యేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు వ్యతిరేకంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకొని న్యాయ వాదులపై గౌరవంగా మెలిగేలా చూడాలన్నారు. సంఘ ఉపాధ్య క్షుడు ఫయ్యాజ్ అహ్మద్, కార్యదర్శి పిండి వెంకటరావు, సంయుక్త కార్యదర్శి జీఎం ఎస్అనిల్‌రాజు, న్యాయవాదులు రవి కుమార్, పీఎల్ నారాయణ, తాండ్ర మురళీ మోహన్, కొమర దేవ రాజు, ఎల్.వెంకటరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విశాఖ రేంజ్‌లో ఏడుగురికి డీఎస్పీలుగా పదోన్నతి?

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): డీఎస్పీలుగా పదోన్నతికి అర్హులైన సీఐల జాబితాను అధికారులు మంగళవారం రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ద్వారకా తిరుమలరావుకు పంపించారు. ఆయన ఆమోదించి త్వరలో ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. అధికారులు తయారుచేసిన సీనియారిటీ జాబితాలో విశాఖ రేంజ్ పరిధిలో సీఐలుగా పనిచేస్తున్న 1995 బ్యాచ్‌కు చెందిన పీవీవీ నరసింహరావు, వి.బాబ్జీరావు, ఎస్.ఆదాం, ఆర్.నీలయ్య, జి.వెంకటరమణ, వి.చంద్రశేఖర్. టి.సీతారాం, ఎం.బుచ్చిరాజు, ఎస్.కాంతారావు పేర్లు ఉన్నాయి. వీరికి అడ్‌హాక్ పదోన్నతి లభించనుంది. వీరంతా 2009లో సీఐలుగా పదోన్నతి పొందారు. డీఎస్పీ పదోన్నతి కోసం సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

నందిగాం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సుబ్బమ్మపేట ప్రాథమిక పాఠశాలను ఎంఈవో-1 జి.నర్సింహులు మంగళవారం సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం డుమ్మా కొట్టడంపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం వెలువడడంతో ఉన్నతాధికారులు స్పందించారు. దీంతో పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల నుంచి కారణాలు అడిగి తెలుసుకొని ఇకపై ఇలా జరగకుండా చూడాలన్నారు.

హెల్మెట్ వాడాల్సిందే..

హరిపురం/మందస, డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ వాడడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని సీఐ తిరుపతి రావు అన్నారు. పితాతోళి నుంచి మందస వరకు మంగళవారం ర్యాలీ చేపట్టారు. మైనర్లు, అనుమతి లేనివారు వాహనాలు నడపవద్దని, రేష్ డ్రైవింగ్ కూడా అత్యంత ప్రమాదమన్నారు. స్టేషన్‌లోనూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ శేఖర్, సిబ్బంది నీలకంఠం, ఢిల్లేశ్వరరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ నిర్మాణాన్ని విరమించుకోవాలి

హరిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మందస, పలాస ఉద్దానంలో తలపెట్టిన విమానాశ్రయం నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హరి పురం మార్పు ట్రస్టు భవనంలో మంగళవారం పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్రి దానేసు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు కోత ధర్మారావు, హేమారావు చౌదరి, మచ్చ ధుర్యోధన, జోగి కోదండరావు, త్రిలోచన మాట్లాడుతూ ఎయిర్ పోర్టు వద్దని, పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో సోమనాథం, పూర్ణచంద్రరావు, జోగారావు, పోతనపల్లి వైకంఠం పాల్గొన్నారు.

డీలర్ల నియామకానికి దరఖాస్తులు

పలాసరూరల్,డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పలాస రెవెన్యూ డివిజన్ పరిధిలో 8 మండలాలకు సంబంధించి చౌకధరల దుకాణ డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్డీవో గ్రంథి వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఖాళీలు 15, చౌకధరల దుకాణాల విభజన ద్వారా మరో 51 ఉండగా మొత్తం 66 శాశ్వత ప్రతిపాదికన పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. జనవరి 21వ తేదీ సాయంత్రం 5గంటలలోగా నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తులను పలాస ఆర్డీవో కార్యాలయంలో అంద జేయాలని కోరారు.

అర్ధరాత్రి వరకు మద్యం షాపులు

నరసన్నపేట, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): బుధవారం మద్యం షాపులు అర్ధరాత్రి 12 గంటల వరకు తెరుచుకునేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని ఎక్సైజ్ సీఐ రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆక్రమణలు తొలగించండి

- మంత్రి అచ్చెన్నాయుడు


భవానీనగర్‌లో పర్యటిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎక్కడ ఆక్రమణలు జరిగినట్లు ఫిర్యాదు వచ్చినా తక్షణం పరిశీలించి తొలగించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, తహసీల్దార్ దిలీప్ చక్రవర్తిలకు ఆదేశించారు. మంగళవారం జడ్పీ రోడ్డు, భవానీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించాలని, అవసరమైతే రెవెన్యూ, పోలీస్ యం త్రాంగాల సాయంతో ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. రూ.1.82 కోట్ల అంచనాతో నిర్మాణమవుతున్న భవానీ నగర్ పనులను పీఆర్ ఈఈ సూర్య ప్రకాష్, డీఈఈ పి.సుధా కర్‌లతో కలిసి పరిశీలించారు. పాత జాతీయ రహదారి ప్రాంతంలో ఉన్న ఆక్రమణలు తొలగించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బగాది శేషగిరి, పినకాన అజయ్ కుమార్, ఎల్ఎల్ నాయుడు, హనుమంతు రామకృష్ణ, లవకుమార్, రాము, దోని బుజ్జి, కామేసు తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా కేంద్ర సహకార బ్యాంకు క్యాలెండర్‌ను మంగళవారం మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈవో డి.వరప్రసాద్, జీఎం ఎస్.జగదీష్, బసవలింగం, ఏజీఎంలు భాస్కరరావు, బి.దశరథరావు, టెక్కలి, నరసన్నపేట బ్యాంకు మేనేజర్లు దినమణి, ఇప్పిలి సీతారాం పాల్గొన్నారు.

కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన

నందిగాం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పెద్దతామరాపల్లి-తూముకొండ ఆర్అండ్‌బీ మార్గంలోని నౌగాం, దిమ్మిడిజోల వద్ద కల్వర్టుల నిర్మాణానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ జామి సుధాకర్, ఈఈ సత్యన్నారాయణ, డీఈఈ రవికాంత్, ఏఈ ఎస్ఎల్ నాయుడు, నాయకులు పి.అజయ్ కుమార్, పి.చంద్రశేఖర్, దానునాయుడు, లక్ష్మణరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముగ్గుల పోటీ


ఉర్లాం పాఠశాలలో ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

నరసన్నపేట, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కొత్తసంవత్సరం వేడుకల్లో భాగంగా ఉర్లాం ఉన్నత పాఠశాలలో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే పలు పాఠశాలలు, విద్యాసంస్థలలో కొత్తసంవత్సర ముందుస్తు వేడుకలను మంగళవారం ఆనందోత్సాహాల నడుమ చేపట్టారు.


బసివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినులు వేసిన ముగ్గు

జలుమూరులో..

జలుమూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలం పలు పాఠశాలల్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముందస్తుగా పాఠశాలల్లో విద్యార్థులకు రంగవల్లి, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. బసివాడ ప్రాథమికోన్నత, కరవంజ, యలమంచిలి ఉన్నతపాఠశాల, గుగ్గిలి, ప్రాథమిక పాఠశాలల్లో ఈ వేడుకలు జరిగాయి.

వంతెనకు మరమ్మతులు చేపట్టండి

పలాస/వజ్రపుకొత్తూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పెద్దబడాం కంది బంద వెళ్లే కాలువ మార్గంలో వంతెన శిథిలావస్థకు చేరుకుందని వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వంశధార పరీవాహక నీటి సంఘం అధ్యక్షుడు దువ్వాడ అప్పారావు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతిపత్రం అందించారు. ఇటీవల కురిసిన వర్షాలకు బంద కూలిపోయిందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కణితి సురేష్, కిరణ్ తదితరులున్నారు.

'అవినీతి రాజు జగన్.. సామంతుడు దువ్వాడ'

కోటబొమ్మాళి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించిన ఘనత అప్పటి సీఎం జగన్‌ది అని.. టెక్కలిలో గ్రానైట్ క్వారీ రాళ్లను అనుమతులు లేకుండా మూలపేట పోర్టుకు తరలించిన సామంతుడు దువ్వాడ శ్రీనివాస్ అని చిన్నసాన ఎంపీటీసీ సభ్యుడు నంబాళ్ల రాజశేఖర్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి అచ్చెన్నాయుడును విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

కోటబొమ్మాళి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం కొత్తపల్లి పంచాయతీ సచివాలయం, పీహెచ్‌సీ, ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఇటీవల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వినతులు ఎందుకు తక్కువగా వచ్చాయని వీఆర్వో వై.సత్యవతిని ప్రశ్నించారు. రైతులు వరి కోతలు, పొలం పనుల్లో ఉండటం వల్ల వినతులు తక్కువగా వచ్చాయని ఆమె వివరించారు. కాగా సర్వే నెంబర్ 147/2 గ్రామ కంఠంగా ఉండగా అది రిజిస్ట్రార్ కార్యాలయంలో బందగా కనిపిస్తోందని దానిని సవరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ అన్నారు. పాఠ శాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

న్యూస్ బాక్స్

బొకేలు, కేక్‌లు తీసుకురావద్దు: బగ్గు

నరసన్నపేట, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం వేడుకలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు అందుబాటులో ఉంటారని కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే శుభాకాంక్షలు తెలి పేందుకు వచ్చే క్యాడర్ బొకేలు, కేక్‌లు తీసుకురావద్దని సూచించారు.

సక్రమంగా సోషల్ ఆడిట్

నరసన్నపేట, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): గతేడాది చేపట్టిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ పారదర్శకంగా చేపట్టాలని డ్వామా డీఈవో స్వరూపరాణి, సోషల్ ఆడిట్ ఎస్పార్పీ రామారావు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోషల్ ఆడిట్‌పై మార్గదర్శకాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీవో యుగంధర్ పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం



వజ్రపుకొత్తూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డెరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు అన్నారు. పూండి బస్టాండ్ నుంచి జూనియర్ కళాశాల వరకు రూ.15 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను మంగళవారం పరిశీలించారు. నిధులు కేటాయించిన ఎమ్మెల్యే శిరీష, మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్య దర్శి కర్ని రమణ తదితరులు పాల్గొన్నారు.

గత ఐదేళ్లూ భూకబ్జాలు: ఎమ్మెల్యే శిరీష

కాశీబుగ్గ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలో భూకబ్జాలు జరిగాయి తప్ప ఎక్కడా అభివృద్ధి చేపట్టలేదని గౌతు శిరీష అన్నారు. మంగళవారం పద్మనాభపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు, టీడీపీ నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, శంకర్, తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, కమిషనర్ రామారావు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు

పలాస, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని, పలాస నియోజకవర్గంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగితే ఈ ప్రాంతీయులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టుకు భూములిచ్చే రైతులకు రెండింతల నష్టపరిహారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంపై మాజీ మంత్రి అప్పలరాజు పనిగట్టుకొని ప్రచారం చేయడంతో పాటు వారి నాయకులకు తప్పుడు ప్రచారాలకు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.

సేవాసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వజ్రపుకొత్తూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గుణుపల్లి శ్రీ అంబిక దేవి సేవా సంఘ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంది దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా తిర్రి ధనరావు, కార్యదర్శిగా పుక్కళ్ల ఉమామహేశ్వరరావు, జాయింట్ కార్యదర్శిగా జోగి పురుషోత్తం, కోశాధికారిగా సూరాడ కామేశ్వరరావులను ఎన్నుకున్నారు.